<u>పత్రికా ప్రకటన</u>

తేది.01.02.2018.

# సెల్‌ఫోన్‌ను దొంగిలిన ముగ్గురు స్నాచింగ్ నిందితుల అరెస్ట్, వారిలో ఇద్దరు జువనైల్స్

***వారి వద్దనుండి సుమారు రూ.15 వేలు విలువైన సెల్‌ఫోన్ మరియు బైకు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.01.02.18న గవర్నర్‌పేట, ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు సెల్‌ఫోన్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ.15 వేలు విలువ చేసే సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... విజయవాడ, కొత్తపేట, టైలర్ పేట, వాగు సెంటర్‌కు చెందిన మన్నెం యస్వంత్ కుమార్ అలియాస్ యస్వంత్ (19) నక్కలరోడ్డులో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తాడు మరియు ఇద్దరు జువనైల్స్ (17) అయిన వారు వీరు పెయింటింగ్, చుట్టూరు కాంప్లెక్స్ పార్కింగ్‌లో పనిచేస్తారు. ఈ క్రమంలో వీరు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్ధేశ్యంతో చిన్న చిన్న చిల్లర దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో ది.29.01.2018వ తేది తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో పూర్ణానందపేట, నాపరాళ్ళ సెంటర్ వద్ద ఒక వ్యక్తి నడుచు కుంటూ వెళ్ళుచుండగా అతను ఒంటరిగా వెళ్ళడం గమనించి వీరు ముగ్గురు ఎపి16బిజెడ్0397 నెంబర్ గల పల్సర్ బైకుపై వెళ్ళి అతని దగ్గర ఉన్నటువంటి సెల్‌ఫోన్‌ను లాక్కుని బైకుపై పారిపోయినారు.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను పట్టుకున్నారు. (ఫైండ్‌మై డివైజ్ గూగుల్ యాప్ ద్వారా నిందితులను గుర్తించడం జరిగింది)

ఈ నేపథ్యంలో ది.01.02.18న గవర్నర్‌పేట, ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.15 వేలు చేసే సెల్‌ఫోన్‌ను మరియు వారు దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ బైకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--